


# పరిపక్వము

వేగుంట మోహన్ ప్రసాద్

తాతయ్య భోంచేసి అరుగుమీద కూర్చుని చుట్ట కాల్చుకుంటున్నాడు. చాకలి మంగి అప్పుడే బట్టలు మడమకొని వెళ్తూ, "పెద్ద కమామ్మయిన అప్పుడే బువ్వ అన్నంటుండారే" అంది. ముసలాయన, "అంతా కోడలు చలవ" అన్నాడు. "వార్ధక్యం యింత ప్రశాంతంగా వెళ్లిపోతుందని ఎప్పుడూ అనుకోలేదు." అను కున్నాడు తాతయ్య.

తాతయ్య పేరు రామయ్య. ఒకప్పటి "రామారావు" యిప్పుడు "రామయ్య తాతగా" మారిపోయాడు. రామయ్య తాతకో కొడుకు. మరి మనుమడుకూడా! మనుమడి పేరు రామ మోహనరావు' అచ్చు తాతయ్య పోలికే! అందుకే మనుమడంటే యీ తాతయ్యకు ఎంత ప్రేమనీ!

రామమోహనరావు యిప్పుడు చెడిపోతున్నాడు. సహవాసాలు, తగవులాను! వాడికి నిండా పద హారేండ్లు లేవు! ఇప్పటినుంచే తిరుగుబాటు! ఇంట్లోనూ, మిధిలోను! వాడి చేతిక్రింద ఎంతో మంది రౌడీలున్నారు

'నాకెవరేం చెప్పనక్కరలేదు. ప్రతి చిన్న విషయానికీ సలహాలు! ఈ కొంపలో నాకేమీ వ్యక్తిత్వం లేదనిపిస్తూంది."

రామమోహనరావు తిరిగి తిరిగి వచ్చాడు. మరి ఆకలి వేయదూ! అసంగతి ఎవరూ పట్టించుకో లేదనుకొన్నాడు. ఉదరిపాటుగా తాతయ్య దగ్గరకు వచ్చి, "నువ్వు అన్నం తిన్నావా ?" అని అడిగాడు. తాతయ్య బదులు చెప్పక స్థిమితంగా చుట్ట కాల్చుకుంటున్నాడు. పైపైన 'రింగులు' కూడ! తన చిన్నతనంలో సిగరెట్లు, ఇపుడు చుట్ట ఇప్పటికీ ఆయనకు సిగరెట్ కాల్చాలని పిస్తుంది కాని ఎందుకో చుట్టలోకే దిగాడు. లేకపోతే చూచేవాళ్లు ఏమనుకుంటారు ? నవ్వి పోరూ ? ఆయన సొల్లుకార్చి, "మీ అమ్మే పెట్టిందిరా నాయనా! అనొద్దంటావా చెప్పు మరి ?" అన్నాడు. మనుమడు "తెలుస్తూనే ఉందిగా వాలకం !" అని అదిరిపడ్డాడు. అయినా తాతయ్య చలించలేదు.

"ఓహో! అయితే నాకేలేదన్నమాట! పోన్లే ఎవరూ కష్టపడ నవసరం లేదులే! నేనే పెట్టుక తింటాను" తారాజువ్వలా వంటింట్లోకి వెళ్లిపోయాడు. తండ్రి ఏదో చెప్పబోయినాడు 'వండినఅన్నం పెట్టటంకాదు! కష్టం! సంపాదించటం!" అని! కాని చెప్పినా వాడు వినిపించుకోడు కూడాను. అందుకే తండ్రి లోలోపల బాధ పడుతున్నాడు. తల్లి దిగులుగా చూస్తూ కూర్చున్నది.

మనుమడి ప్రవర్తన చూచి తాతయ్య, "ఆవయసే అంత అని అనుకున్నాడు.

మోహనరావు అధాటున పీటవేసికుని గభాలున బానలో మంచినీళ్ళు ముంచుకుని ఆ నీళ్ళతో పళ్లెం గిరగిర త్రిప్పి కడుక్కున్నాడు. కూర దాకను బలంగాదగ్గరకు లాగాడు. ఎంత తేలికగా నైతే వచ్చిందో అంత తేలిగ్గానే వెనక్కు వెళ్ళింది. పులుసు గిన్నెలో గరిటె వేశాడు. పులుసు ముఖాన

తిందింది. ఈ లోపల తల్లి వచ్చి పులుసు వేసింది.

మోహనరావు నాన్న తాతగారి వంక చూశాడు. "చూశావా నాన్నా! పిడక పనికొస్తాడా" అన్నట్లు! తాతగారు కూడ, "నీవు మాత్రం వయసులో అన్ని కష్టాలు పెట్టలేదుటరా! ఇంకా ఏమీ తెలియనట్లు పసిగాడిలా చూస్తున్నావ్" అన్నట్లు చూచారు. అయితే చూపులో కోపం కాదు వ్యక్తమైనది అనుభవపు భావం! తాతగారు తనలో తాను నవ్వుకున్నారు.

తాతగారి చుట్ట ఆరి పోయింది. "ఆరి దీని అస్సా చెక్కా" అన్నట్లు చూచి పారవేయనా ఉంచనా అని దానివంక చూచి తదేకంగా ఆలోచించారు. చుట్టను పారవేయలేదు.

మోహనరావు భోంచేసి చెయ్యి కడుక్కున్నాడు. మూతి తొక్కా చేతికి తుడుచు కున్నాడు చిన్న పిల్లవానిలా. వాడిలో యిందాకటి కోపంలేదు. తాతయ్య చూచి సంతృప్తిగా నవ్వాడు. ఇంకొంచెం సేపుంటే వాళ్ళిద్దరూ కబుర్లాడుకుంటారు. వాడి ఆకలితోపాటు కోపంకూడా చల్లారి పోయింది.

"బాబ్బాబు! మా బాబుగా!" తాతయ్య.

"వూ!ఏమిటమ్మా వదివింపు?" మనుమడు.

"మాబాబుగా! .... కొద్దిగా పొయ్యిలో నిప్పు పిడకమీద వేసి పట్రాయ్యా"

మోహనరావు వెళ్ళి ఓ పెద్దకాలుతున్న పేడు పట్టుకుని వచ్చాడు. తాతయ్యకు తెలుసు వీడింత పనీ చేస్తాడనీ! దాని సెగకు ఆయన పెదవులు వణికి పోతున్నవి. అయినా అది ఆయనకు అలవాటే! చుట్టముట్టుకుంది. మళ్ళీ పొగ!

"ఇందుకనే నేను నీకొక సిగరెట్ లైటర్ ఉండాలని చెప్పింది" మనుమడి ప్రయోజకత్వం

తాతగారు గతాన్ని స్మరించు కుంటున్నారు. స్మృతులు దట్టమైన పొగమంచులో శిలగా కనిపించే కొండలులాగ ఉన్నవి. వెనుకటి శబ్దాలు దూరాన్నుండి వినిపించే సన్నాయిలాగ ఉన్నది. క్రమ క్రమంగ పొగమంచు విడివడుతున్నది. కొండలు కనిపించసాగినాయ్. సంగీతానికి దగ్గరగా వచ్చాడు. తరువాత కొండను ఎక్కాడు. సన్నాయి తానూ వూదాడు. తాతగారు స్మృతి పథంలోకి ఒక్కొక్క అడుగే వెనుక్కు వేస్తున్నారు. ఆయన హృదయం పోయినకొద్దికీ ఆశ్చర్యాన్ని, సిగ్గును, దుఃఖాన్ని తుదిగా ప్రశాంతతలోని తృప్తిని చవి చూచినది. ఒక జీవితానికి ఒక జీవితానికి ఎన్ని తేడాలున్నా వాళ్ళు వయోపరిమితులను బట్టి మానవుని జీవనంలో ఏదో సామ్యత కనుపించినది. జీవితం సుఖ దుఃఖాల ద్వంద్వ భావాలల్లో ఏ భావాన్నీ పూర్తిగా పుణికి పుచ్చుకోదు. తాతయ్య ముక్క నుండి 'రామారావు'! చుట్ట బోరుగా కాలుతున్నది. చడీచప్పుడూ లేకుండా చీకట్లో దొంగ లాగున దిక్కులు చూస్తూ బయటికి వెడలు తున్నది.

• • •

మీ రామారావు బడికి రావడం లేదండీ!"

'అసలు ఏరోజైన కూడానా?"

లేదు! అప్పుడప్పుడు!"

క్షమించండి మేష్టారూ! ఇకనుండి తగిన శ్రద్ధ తీసికుంటాం".

* * *

ఏమిటిరా బడికి సరిగా వెళ్ళడం లేదట!

లేదు..... నాన్నగారూ!"

ఏమిలేదు! బడికి వెళ్ళడమేనా?"

ఆహా......."

ఇంకా అబద్ధా లెందుకు ఆడ్తావు?"

* * *

రామారావు ఎప్పుడోకాని బడి మానెయ్యటం అనేది లేదు. అంత మాత్రానికే ఆ పంతులు అసలు ముఖం చూపించడమే మానేశాడని చెప్తాడా? అన్యాయం కాదూ! ఏదో పిల్లవాళ్ళు, కుర్రకారు! మంచో చెడో! కలిసి తిరుగుతారు. కలిసి ఉంటారు. వాళ్ళు విడి వడ లేరు. వాడి యీడు జోడు వాళ్ళాను. అదేను ఎప్పుడో ఒకసారి బడి ఎగ్గొట్టి వీరయ్య మామిడి తోటలో కూడుతారు.

* * *

మీ రామారావు బీడీలు కాలుస్తున్నాడండీ!"

నువ్వెందుకు యిస్తున్నావ్?"

........ .......... ......"

ఇన్నాట మెందుకు తీరా కాలుస్తున్నాడని మాతో చెప్పట మెందుకు?"

అమ్మకం గదుటండీ?!"

అయితే మాత్రం?"

నన్ను కోప్పడతారేమండీ! ఏదో మీ అబ్బాయి చెడిపోతున్నాడని చెప్పాను కాని......"

* * *

ఏమిరా! బీడీలుకూడా మొదలెట్టావుట"?

ఒట్టిదే నాన్నారా"

"స్పైన అబద్ధాలుకూడానా! నాకడుపున చెడ బుట్టావ్! నీకు డబ్బు లెక్కడివి?"

............."

చెప్పు! అదికూడ బంద్ చేయిస్తానని దిగులా

"మరి అమ్మ రోజూ తాయం కొనుక్కోమని అణా యిస్తుంది కా"

తాయమంటే యివేనా?"

...... ......"

అవిలేకపోతే ఎంగిలి ముక్కలు పీల్చుతావా?"

రామారావు బీడీలు కాల్చ లేదనికాదు! కొన్నాడు కాల్చాడు. అమ్మ దగ్గర తాయం కొనుక్కుంటానని చెప్పి అణాకు ఏనిమిది బీడీలు కొన్నాడు. నాలుగు గోపీకి! నాలుగు తనకు! నిజమే బీడీలు త్రాగడం తప్పుకాదూ! కాని వాడు చిన్న పిల్లవాడు.. ఆరోజంతా మసక మసకగా ఉన్నది. వీరయ్య గారి మామిడితోటలో కూర్చుని బీడీలు కాల్చు కున్నారు. గోపీగాడు రామారావుకు దమ్ము పీల్చుడు ఎలాగో నేర్పాడు. ఆచల్లని వాతావరణంలో వెచ్చ వెచ్చగా బీడీలు కాల్చుకున్నారు వాళ్ళు! రామారావు అంతకుముందు ఎక్కువ కాల్చలేదు. కనుక రెంటితోనే సంతృప్తిపడి యింకా రెండు దాచుకున్నాడు. గోపీగాడు నాలుగూ కాల్చేశాడు. ఇంకా ఒకటి అడిగాడు. ఇయ్యనన్నాడు రామారావు. "హు! నీ కసలు దమ్ము పీల్చుడు నేర్పక పోవలసింది. చిరాకు పడ్డాడు గోపీగాడు. ఏమైనా బీడీలు మాత్రం యివ్వలేదు రామారావు. మిగిలిన రెండూ వాళ్ళ వంటయింట్లో నీళ్ళు కాచుకొనే పొంతక్రింద దాచాడు. తెల్లవారు జామున అమ్మ లేచి పొంత కడుగుతూంటే అవి కన్పించినయ్. ఇంకేం! తెలిసి పోయింది. నాన్నగారు కూడా చూచి నాలుగు బాదారు! లేకపోతే యింకా యీ వయసులో అంత చెడు అలవాటేమిటి? అమ్మో! బీడీలు కాల్చిన పిల్లలు మరిక బాగు పడ్తారా? భయ భక్తులు లేకుండా ఉండి పోరా! నిజంగా బీడీలు కాల్చేవాళ్ళు గాలికిపుట్టి గాలికి పెరిగేవాళ్ళు కొడుకు చెడిపోతున్నా డంటే ఏ తండ్రికి కోపం రాదు? ఏ తండ్రికి అన్యాయం వేయదు? అయినా రామారావు పశ్చాత్తాప పడ లేదు. కొట్టినాడిమీద కోపం! వాడికి తనంటే అంత జాలివేస్తే, అబ్బాయ్! నువ్వే కారు రకాల్లాగ బీడీలు కాల్చకు! బాగు పడవ్" అని చెప్ప కూడదూ డబ్బులు తీసుకుని బీడీలు ఎందుకిచ్చాడు! హుం! ఇంక వాడి పని! ఎక్కడ కనపడ్తే అక్కడే! రోడ్డు మీది రాళ్ళన్నీ తన చేతుల్లోనే! రోడ్డుమీది రాళ్ళన్నీ వాడి ముఖంమీదే! రామారావుకు ఉద్రేకం వస్తే యిక ఆగడు! అవతలివ్యక్తి ఒక పెద్దకొండఅయి, తాను ఒక సముద్రపు అలైనా సరే! చివరకు తానే ఛిన్నా భిన్నమైనా సరే!

ఆ రోజు సాయంత్రమే వాడిపని పట్టాలను కున్నాడు. హుం! లేకపోతే తను యింకా ఉండగలడా?

కిళ్ళీ కొట్టు సందులో చీకట్లో చేతిలో రాళ్ళతో నుంచున్నాడు. ఇంకొద్ది సేపట్లో చీకట్లో వాడి రక్తంచిందే నల్లగా నల్ల నీడలు పారదూ! కిళ్ళీకొట్టు నారయ్య యిదేమీ గమనించలేదు. ఇంకొద్ది క్షణాల్లో వాడి ముఖాన రాళ్ళు కొట్టుకుంటాయని వాడికేం తెలుసు! ఎవరికో కిళ్ళీ చుడుతున్నాడు. రామారావు అసలు యింతసేపు ఆగేవాడే కాడు! రాయి తన చేతికి అతుక్కుపోయి నట్టుంది కాని! కిళ్ళీకట్టి యిచ్చేసి తాను డబ్బులు పెట్లో వేసుకోవటానికి ప్రక్కకు తిరిగాడు. ఆ కిళ్ళీ వేసుకునే ఆసామీ నోరు తెరచాడు. నోటికి కిళ్ళీకి బదులు రాయి తగిలింది టాప్పున! అమ్మో! తనకు ఎంత భయం వేసింది! జీవితంలో తనంతగా ఎప్పుడూ భయపడలేదు. అక్కడే క్షణకాలం నిల్చున్న డయ్యాడు. భూమికి అంటుకపోయాడు. అమ్మో! తన రాయి గురి తప్పింది. ఏదో అదృశ్య హస్తం దాని గమనాన్ని ప్రక్కకు మళ్లించింది. వెంటనే రామారావుకు ఏదో తెలివి వచ్చింది. ఆ చీకట్లో తనవేపు ఎవరో పరుగెత్తు కొని వస్తున్నారు. మరుక్షణంలో వాడక్కడ లేడు. రాయిలా సూటిగా వెళ్ళి యింట్లో పడ్డాడు. అయినా మాత్రం ఏమి లాభం! వాళ్ళు వచ్చారు. ఆ ఆసామీ ఏడుస్తున్నాడు. కొట్టు వాడు కేకలు వేస్తున్నాడు. అప్పుడే కనుక తన చేతిలో యింకొక రాయి ఉంటే, యీసారి సరిగ్గా గురి చూచి వాడికేసి కొట్టేవాడు.

ఆరోజున ఎంత రభస జరిగింది! ఎంతరభస! ఎంతమంది వాళ్ల యింటిముందు మూగారు?" యింకేముంది! వీడు పెద్దయితే ఖూనీకోరవుతాడమ్మా!" అన్నారు అంతా. నాన్నగారు ఎంత యిరకాటంలో పడ్డారు! వాళ్లను సర్ది పంపించేటప్పటికి తలప్రాణం తోకకువచ్చినట్లుగా అయింది. ఆరోజున అమ్మ ఎంత ఏడ్చింది.... అబ్బ! ఇక నాదృశ్యాన్ని తను ఊహించలేడు.

"వీడిక బాగుపడ్తాడనే ఆశ లేదు!"

"ఏమి? మళ్లా ఏమిచేసాడు?"

"ఇంకా ఏంచేస్తాడు?...నీ పిండాకూడు! అంతిదంతా నీ పెంపకం!"

"నేనేం చేసేది? వాడిని విరగ్గొట్టలేను."

"ఊఁ! చాల్లే! ఇవ్వాళ యింట్లో....రేపు"

* * *

నిజమే తాను దొంగతనం చేసాడు. కాని...., అది అదెలా అవుతుంది? మామయ్య మొన్న పది రూపాయల కాగితం యిచ్చిపోలేదూ! ఏమైనా కొనుక్కోమని! మరి అవి తనవి కాదా? దాంట్లో తను తీసుకున్నవి ఐదేగా! తనకేం తెల్సు! ఆడబ్బు తన జీతం కట్టడాని కుంచారని! జీతం కట్టకపోతే హైస్కూల్లో పేరు తీసేస్తే నామర్దా కదూ!

అయినా, ఎందుకు తీసాడు? తనకో చక్కని కలం కావాలని, దానితో చక్కగా వ్రాసుకోవాలని! విశ్వానికి అందమైన ఒక గాజుపెన్ను ఉన్నది. దానికి గాజు నాలిక కూడ! గోపీకి వాళ్ల నాన్నగారు ఖరీదైన కలం పుట్టినరోజు బహుమతిగా యిచ్చారు. తనకా గాజు పెన్ లేదు. పుట్టిన రోజు కలం లేదు. నిజంగా వాళ్లు చూచే గర్వపు చూపుల్ని తాను యిన్నాళ్లనుండి ఎట్లా భరించగలిగాడు! అందుకో నాలుగు రూపాయలు పెట్టి కొత్త గాజు పెన్ను కొన్నాడు. మిగిలినది హోటలు కెళ్లి తినిత్రాగాడు. గోపీగాడెప్పుడూ టపును కెళ్లి హోటలు కెళ్తాడు. ఒక్కోసారి వాడి నాన్నే తీసుకొని వెళ్తాడు.

ఇంటికి వెళ్లాడు. నాన్నగారి కీసంగతి తెలిసినది. ఆరోజున తాను ఎన్నిదెబ్బలు తిన్నాడు! రెండు రోజులు గదిలోపెట్టి తాళం వేసారు. సరిగ్గా ఆతర్వాత రోజునే మామయ్య వచ్చాడు. "తప్పు కాదు నాయనా! అలా చేయొచ్చా! ఇలా చూడు!" అన్నాడు. తనకు నాన్నగారి మీద భలే కోపం వచ్చింది. ఆకోపం దుఃఖంగా మారింది ఏడుస్తూ, ఉక్రోషంతో మామయ్య దగ్గర కెళ్లి యింకా తనవే అయిదు రూపాయలున్నయ్! అవి తనకు యిప్పించమన్నాడు.

మామయ్య నవ్వి, "అట్లాగే మరి! నీ పుస్తకాలకూ, తిండికీ, బట్టలకూ అయిన ఖర్చంతా నాన్నగారి కిచ్చెయ్ మరి!" అన్నాడు.

మామయ్య ఎంత మృదువుగ మందలించాడు! ఆమాటతో తనకూ నాన్నగారికీ ఉన్న సంబంధ మెటువంటిదో ఎంత చక్కగా చెప్పాడు! నిజంగా పితృ హృదయాన్ని కష్టపెట్టిన వాళ్ళు ప్రపంచంలో యింకా ఉంటారా? వాళ్లకు యింకా పుట్టగతులుంటాయా?

తర్వాత తన జీవితంలో యింకా ఎప్పుడైనా అలాంటి పనిచేసాడా? ఎంత చక్కా చదువుకునేవాడు? ఎంచక్కా బుద్ధిమంతుడయ్యాడు తను! ఆరోజున అమ్మ అన్నం కలిపి ముద్దలు పెట్టుతుంటే ఎంతగా వెక్కివెక్కి ఏడ్చాడు. అమ్మ, "ఏడవమాకు! అనిక్క నాన్నగారిని మనం కొడ్దాంగ! మరి.ఊ!అదేమరి! అన్నం తినేటప్పుడు ఏడవకూడదు!" అని అన్నది. తాను అప్పుడు అందుకు కాదు ఏడ్చింది. పరివర్తన కలిగినపుడు సంతోషము కాదు కలిగేది. ధారా ప్రవాహమైన దుఃఖం! కురువ వలసిన వాన అంతా పూర్తిగా కురిస్తే, దాని తరువాత ఎంత ప్రశాంతంగా ఉంటుందో, అట్లాగే తన హృదయం ఏడ్చిఏడ్చి, తేలికపడుతుంది. ఆరోజు తెల్లవారుజామున మెలకువ వచ్చింది తనకు! నాన్న ప్రక్కలో ఉన్నాడు. నాన్న తన హృదయం మీద చేయి వేసి ఏడుకున్నాడు. సంతృప్తితో తానా రోజు చాలసేపు నిద్రపోయాడు.

గాజు పెన్ను నాలుగు రోజుల్లోనే చెడిపోయింది. పుట్టిన రోజు పండుగకు తనకు నాన్నగారు ఓమంచి కలం కొనిచ్చారు. ఆకలాన్ని తాను ఎన్నడూ పారవేయలేదు.

• • •

కాలేజీ చదువు కోసం తను ప్రాంతరం వెళ్ళాడు. ఆ తొలి దినాల్లోనే క్షణకాలంలో ఒక చెప్పుకోదగ్గ మార్పు జరిగింది. తాను మాతృ విహీను డయ్యాడు. ప్రపంచంలో దురదృష్టవంతు లందర్లోకి పెద్ద దురదృష్ట వంతుడు తాను పైకెదిగిరావటం చూచి ఆనందించకుండానే గతించిన మాతృ శ్రీ. మాతృ విహీనుడైన తనకుమాతాకబళపుకబళం ప్రాప్తం! తాను తప్పటడుగులు వేస్తే సంతసించి, తప్పు అడుగులువేస్తే దుఃఖించేతల్లి లేదు. కనుక తనలో ఏవిధమైన చైతన్యమూ లేదు. మనసార తన బాగుకోరేవారు లేరు. తనకు ఆకలి వేస్తే అన్నం ఎవరు పెడ్తారు? ఎవరికి తెలుస్తుంది తనకు ఎప్పుడు ఆకలివేసేదనీ!అమ్మకాకయితరులుపెట్టే అన్నాన్ని అసలెలా తిన బుద్ధి అవుతుంది? 'చిన్నీ' అని అమ్మలాగ పిలువ గలిగిన వాళ్ళు ఒకా పుస్తె ప్రపంచంలో ఎవరూ లేరు. ఎంత మాతృత్వం వహించిన మాత అయినా, తన "అమ్మ" కానేరదు. మాట చెల్లిస్తానన్న తనను చూడకుండానే వెళ్ళిపోయింది. తాను ఎంత దీనుడయ్యాడు! అయితే మానవుడెప్పుడూ కూడ దుఃఖపు పళ్ళంలోనే ఉంటాడు. ఉంటే లక్కడే చచ్చిపడి పోతాడు. దేవుడు అందుకే మళ్ళా వ్యామోహాల్ని ఆశలను చిగురింప చేస్తాడు. ఒక్కొక్కసారి జీవితంలో ఆత్మ వంచన కూడ చేసికోవల్సి ఉంటుంది. అందుకే తన స్నేహితులు అండదండగా ఉండి ఎడి పోయిన తనకు చేయూతనిచ్చారు. నిత్యం తనను సంతోష పెట్టాలని ప్రయత్నించారు. తాను ఏదో ఒకవిధంగా మరల కూడ త్రొక్కుకుని నిలబడి మరల జీవితయానం సాగించాడు. అయినా తనకు తెలియకపోదు—

ఈ లోపల తన వడియానంలో చీకటి పులుగు రెక్కలార్చు కుంటుందని.

ఆకాలంలో తన ప్రాణంకంటే అధికంగా తనను ప్రేమించిన ప్రేయసి నిద్రలోకూడా తనను విడిచి వేరొకచోట ఉండని మిత్రుడు.' తన జీవిత నౌకకు చుక్కాని పట్టిన ఒక లెక్చరరు!

ఈ ముగ్గురూ కలసి తనలోని ఉదాసీనతను వెళ్ళ గొట్టారు. తాను నిత్యం ప్రేమైక మూర్తిగా మారి పోయాడు. ఇదివరకటి తనలోని కాఠిన్యం లేదు. కోపంలేదు కష్టపడి చదివాడు. ఫలితం దక్కింది.

కాని, ఎవరి జీవితాలూ పూర్తిగా సుఖవంతమై గడువలేదు. అసలే దుఃఖ భూయిష్ఠమైన ఈ జీవితంలో యింకా నిప్పులు చెరగి పోశాడు భగవంతుడు.

తాను ఆమెను, తనను ఆమె చూడక, మాట్లాడక, ఉండలేరు. ఏదో పూర్వజన్మ సంబంధం ఉన్నట్లుగా అనుభందాలను పెంచుకున్నారు తామిద్దరూ. ఆమె ముఖంలో పవిత్రత ప్రస్ఫుటమయ్యేది. వారిద్దరూ ఒకర్నొకరు అర్థం చేసుకొని వికసించిన పూవులా పులకించారు. కాని, ప్రేయసి పవిత్ర ప్రేమబంధాల్లో యిరుక్కొని లంఘ్యాతి పొలయినాడు. పెండ్లికి సమాజమే కాదు! ఆమె తల్లిదండ్రులుకూడ వప్పుకొనలేదు. కులాచారాలను గంగలో కలిపి వేస్తే అవి పాపము వృత్తాప. విషాదాంత మూర్తి యైన తాను. అయినా, ఈలో ఏమి చూచి ఆమె మోసపోయినది? ముందు తమ యిద్దరకూ ఎందుకు తెలియలేదు ! ఇలాంటి మోసం జరుగుతుందని ! అంత తేలికగా మనసులు ఎందుకు కలుపుకోవాలి! విడిపోవాల్సి వచ్చినప్పటి దుఃఖం అపుడెందుకు స్ఫురకు రాలేదు? అసలు ఆమె ఎవరు? తానెవరు? ఎందుకు మురిసి పోవాలి? ముందు వెనుకల చింతలేక? తనలో చిన్ననాటి చిలిపితనంలేదు. ఎప్పుడూ ఏదో గాంభీర్యం మవునముద్ర దాల్చేది. ఇంత నిశ్శబ్దంగా అగ్ని పర్వతాలు బ్రద్దలవుతాయని తాను ఎప్పుడైనావూహించాడా? ఈ ప్రపంచంలో వియోగ భారాన్ని భరించటంకంటే, అసలు ఎవర్నీ ప్రేమించకపోవటం మంచిది. ఏమీ తెలియని రాయిలా ఉండటం యుక్తం. దానికేమి దుఃఖాలున్నవి?ఆరాతిమీదేవెన్నెలా, ఎండాను. అయినా ఆవిషయం దానికి తెలియదు. చెట్టుకు అల్లుకుపోయిన తీగను విడదీస్తే ఆతీగ ఎలా ఉంటుంది? ఆమెను భగవంతుడు అంత మంచిదాన్నిగా ఎందుకు చేసాడు. అంతచక్కటి గొంతు నెందుకు యిచ్చాడు. తానెంత కఠినహృదయుడై పోయాడు! ఆమెనూ విడిచి ఉండి, మరచిపోగలననీ ఎలా అనుకున్నాడు? ఆరోజున ఆమె కుపిలి పోయింది. పైకి పాత్రం దేనికైనా రాసిపెట్టి ఉండాలి" అంది. ఆరోజున ఆమె పాట పాడితే తానెలా రాగలిగేవాడు?

లెక్చరరుగారు, ప్రియమిత్రుడు ఏమేమో ధైర్యం చెప్పారు. ఓదార్చారు. తాను తూస్య

శరజ్జయంతి శుభసమయాన

## సంపూర్ణ శరత్ సాహిత్యం

-'శివరామకృష్ణ' అనువాదాలు-

పునర్ముద్రితమై వచ్చాయి:

| | |
|---|---|
| శ్రీకాంత్ | 7—50 |
| చరిత్రహీనులు | 5—00 |
| భారతి | 5—00 |
| శేషప్రశ్న | 5—00 |
| నవిత | 5—00 |
| భైరవి | 3—00 |
| గృహదహనం | 3—00 |
| విప్రదాసు | 3—00 |
| శరత్ వ్యాసాలు | 3—00 |
| శరత్ ఉత్తరాలు | 3—00 |
| దత్త (విజయ) | 2—00 |
| శుభద | 2—00 |
| పల్లీ సమాజ్ | 2—00 |
| దేవదాసు | 2—00 |
| బ్రాహ్మణపిల్ల | 2—00 |
| విరాజ్ బహు | 2—00 |
| పూజారిణి | 2—00 |
| పంతులుగారు (పండిట్‌జీ) | 2—00 |
| ఆడబ్రతుకు (స్త్రీ విలువ) | 2—00 |
| నవవిధాన్ | 1—50 |
| వైకుంఠుని వీలునామా | 1—50 |
| సరయు (చంద్రనాద్) | 1—50 |
| శరత్ చెప్పిన కథలు | 1—50 |
| కట్టు తెగిన పిల్ల (అరక్షణీయ) | 1—00 |
| జాగరణ | 1—00 |
| నిష్కృతి | 1—00 |
| పరిణీత | 1—00 |
| రాముని బుద్ధిమంతనం | 1—00 |
| బిందుగారబ్బాయ్ (బిందూర్ చెలే) | 1—00 |
| బడదీదీ | 1—00 |
| శరత్ కథలు : 4 భాగాలు | 4—00 |
| శరత్ పిల్లల కథలు | 1—00 |
| తీరని కోరికలు | 0—75 |
| స్వామి | 0—75 |
| గర్వభంగం — మహేశుడు | 0—75 |
| అనూరాధ | 0—75 |
| పతివ్రత | 0—75 |
| కాశీనాథ్ | 0—75 |
| శరత్ అసంపూర్తి కథలు | 0—75 |
| శరత్ దర్శనం గొర్రెపాటి | 6—00 |
| శరత్ జీవితం ,, | 1—50 |
| శరత్ బైండ్లు 16 సంపుటాలు | 82—50 |

—: వివరాలకు :—

దేశికవితామండలి, విజయవాడ-2


హృదయంతో గృహోన్ముఖుడయ్యాడు. ఇక తాను మరచి పోవాలనుకున్నాడు. ఆ చోటికి జీవితంలో ఎపుడూ వెళ్ళకూడదు. వెళ్తే యింకే ముంది.హృదయగాయంచిందిపోయి నల్లనెత్తురు చిక్కబై క్రమ్ముకుంటుంది. భగవంతుడు రెండు ఆత్మలకు అనుబంధాలు పెంచి పెంచి త్రుంచు తాడు. ఒక మహా ప్రవాహంలో తామిద్దరూ రెండు గడ్డిపోచలు. కలిసి మెలిసి ప్రయాణం చేశారు కొన్నినాళ్ళు. కాని అంతలోనే ఒక అలవచ్చి ఒక గడ్డిపోచను ప్రక్కకు నెట్టివేసింది. ఇప్పుడు ఏపోచ ఏ ఒడ్డుకు కొట్టుకుని వెళ్ళినదీ తెలియదు కాని అప్పుడప్పుడు ఆపాట రేడియోలో విన్పించేది. వినేం చేస్తాడు! అప్పుడపుడు ఆమె వ్రాసిన కవిత్వం చదివే వాడు. అంతా అన్నిటిలోనూ ఆమె దీనస్వరం విన్పిస్తున్నది. తానూ అంతగానే ఉండి పోయాడు. నిర్దయుల నిర్ణయాలు''.

భగవంతుడుఎప్పుడూ కూడ మానవుడ్ని ఆశ నిరాశల తూగుటుయ్యాలలో ఉయ్యాల జంపాల లూపుతాడు.

తనకు ఏస్త్రీ మీదా ఏవిధమైన అభిప్రాయమూ ఉండేదికాదు. కాని, ఒకరోజున ఆకస్మికంగా వాళ్ల ఊళ్లో ఒకరి యింటికి వెళ్లాడు తాను. ఆదంపతులు ఒకే కంచంలో తింటున్నారు. వైవాహిక జీవితంలోని అందం తనను పూర్తిగా మార్చివేసింది. ఎంతటి పవిత్రమైన బంధం అది! క్షణికోద్రేకాలకు పాల్పడి, తన నూరేళ్ళ నిండు జీవితాన్ని పాడుచేసుకోడు. అయినా ఆ అమ్మాయి తన తోనే పుట్టిందా? తన తోనే పెరిగిందా? తన తోనే జీవించడానికి. మరల ఆత్మవంచన చేసుకున్నాడు తాను. అందుకే తన వంశం తన తోనే అంతమవకూడదు. తన తనవంశానికి ఆఖరు వాడవకూడదు! తనలో,ఆశలుమోసులెత్తినవిఎండినపండుటాకులురాలిపడిపాతే చివురులెత్తవూ!తనకూఒకభాగస్వామిని కావాలి! తన కోసం ఆమె, ఆమెకోసం తను! కావాలి! ఆమె వచ్చినది. స్త్రీత్వానికి మాతృత్వం ఎలాటి పరిపూర్ణతను కొనివస్తుందో, తనకూ పితృత్వం అలాంటిదే.

తన రక్తాన్ని పాలు పంచుకొని, తన ప్రతిబింబముగా, దీపము నుండి వెలిగించిన దీపముగా కుమారుడు జన్మించాడు.తను వాత్సల్య భరితుడయ్యాడు. సతతం వాడి రూపే గుండెల్లో నిండి ఉండేది. క్షణకాలం వాడులేక ఉండలేడు. వాడి పుట్టుక తనకో వ్యక్తిత్వం తెచ్చిపెట్టింది. వాడి కోసం తాను! తన కోసం వాడు. వాత్సల్యం ఎంతటి మధురానుభూతి. ఇది సృష్టిధర్మం! ప్రకృతి సహజం! వాడి కళ్లలో తన ప్రతిబింబాన్ని చూచుకునే వాడు.

అయితే మాత్రమేం! మనం ఒకసారి నిర్లక్ష్యంతో చూచిన వస్తువే, అక్కర లేదనుకొన్న వస్తువే, పోయినా మనం బాధ పడ్తాం. అలాగే జరిగింది. వాడికి తల్లి లేదు. ఆమె ఉన్నపుడు తను ఆమెను లక్ష్యపెట్టాడా? చనిపోయిన తరువాత గాని తెలిసివచ్చింది కాదు. ఆమె తన భార్య అని! తన పుత్ర వాత్సల్యంతో తను ఉన్నాడే కాని, తానువీడి పుట్టుకతో తన వైవాహిక జీవితాన్ని దృఢతరం చేసికోవాల్సింది. జీవితనౌక ప్రశాంతమైన వాతావరణంలో శాంతంగా నడుస్తున్నపుడు, భగవంతుడా! యీనావను ఒడ్డు పట్టించు అని ఎవడు ప్రార్థిస్తాడు? అసలు అవసర మేమున్నది? అది నిజమే అయినా, భగవంతుడు తన నొకసారి గుర్తుకు తెచ్చుకో మంటాడు. వాడికి అమ్మలేకుండా చేసావా భగవాన్!

వాడు తల్లిలేని వాడు. తండ్రి తనుఉన్నా లేనట్లే. వాడు యాచకులలో అధమ యాచకుడు. ఎవరైనా ప్రేమభిక్ష పెట్టమనిప్రార్థిస్తే ఎవరిస్తారు? అసలు ఎవరు యివ్వగలరు?

వాడు యిదివరకటిలా ఆడుకోడు. నవ్వడు. వాడి ముఖంలో సంతోషమే లేదు. సవతితల్లి అమ్మ ఎలా అవుతుంది? అవలేదు. కొన్నాళ్లకు కొన్నాళ్లకు అమ్మ యిక రాదని తెలుసుకున్నాడు. మొట్టమొదట కొన్ని రోజుల వరకు ఉదాసీనుడై ఉండేవాడు. వాడు సరిగ్గా అన్నం తినడు. వాడిలో రోజురోజుకూ కళ తగ్గిపోతున్నది. సవతితల్లి గర్జనలు వాడిలోని ఉదాసీనతను మేలుకొలిపాయి. మానవునకు విపరీతమైన సంఘటనను ఎదుర్కొనాల్సి వస్తే మనసు అతి సున్నితము లవ వచ్చు—అతి కర్కశము అవవచ్చు. అలాగే వాడు యుక్త వయస్సులో తన్నువిడచిపెట్టి, యిల్లు వదలి వెళ్లిపోయాడు. వాడికి తాను అక్కరలేక పోయినాడు. ఎన్ని లగ్ని పరీక్షలు పెట్టున్నాడు భగవంతుడు!

ఇక నెవరు మిగిలారు? వాడు వెళ్లిపోయాడు. ఈబిడ! ఎవరసలు? ఎక్కడనుండి వచ్చినది! తనకూ ఆమెకూ ఏమీ సంబంధము లేదు. ఆమెక్కావలసినది అన్నీ. తానేమీ పట్టుకెళ్ల దలచుకోలేదు. తానూ బయలుదేరాడు కొడుకు కోసం. ఎంతటి తీరని దుఃఖాన్ని కలిగించాడు వాడు. కడుపుతీపి వాడికేమి తెలుసును? కడుపు తరుక్కుపోతుంది!

తరువాత, తనకూ, తన కొడుక్కూ వేరు చేసినాబిడ సంగతి తనకు తెలియదు. ఏమైనా ఎవరిక్కావాలి? కొన్ని నాళ్లకు ఆమె ఏమారు మూల గదిలోనో మరణించి ఉంటుంది. ఏదారి ప్రక్క పొదలోనో తగలేసి ఉంటారు.

భగవంతుడు ఆఖరు సారిగ తనకు మేలు చేశాడు. తన పుత్రుడు కనపించాడు. వాడెక్కడకు వెళ్తాడు? తన తోడి సంబంధం ఉన్న వాడొక్కడినీ మిగిల్చాడు. తానూ వాడే యిక మిగిలింది. తన వంశం తన తోనే అంతమవ లేదు. వాడికీ పిల్లలు కలిగారు. రామమోహన్ రావు పెద్దవాడు.

* * *

ఇప్పుడు రామమోహన్‌రావు చెడిపోతున్నాడు అయినా ఆ వయస్సే అలం ! ★